రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# రాహుల్ గాంధి సిద్ధాంతాలు సబబే – కానీ ఆధారాలన్నీ తప్పులే

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

శ్రీ రాహుల్ గాంధి గారు సరిగ్గానే గ్రహించారు. రాజకీయ పార్టీలు ఒక వ్యక్తిపై కేంద్రీకృతం కారాదు. రాజకీయ పార్టీలు సంస్థాగత రూపాన్ని కలిగి, తమ సిద్ధాంతాన్ని, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కలిగి ఉండాలి. వాటిని ఒకవ్యక్తి ఇష్టప్రకారం నడపరాదు. నిర్దుస్త రూపం లేని, వ్యక్తిపై కేంద్రీకృతం అయ్యి నడిచే చాలా రాజకీయ పార్టీల విషయంలో జరిగిన తప్పిదాలు ఏమిటి అన్నది ఇప్పుడు పరిశీలిద్దాం.

మన మొదటి ప్రధాన మంత్రి పండిత జవహర్లాల్ నెహ్రు గారు జనాకర్షణ శక్తి కలిగి ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ 1950లలో అతనితో కలిపి గుర్తింపబడడం ప్రారంభమైనది. దానివలన అతనితో ఏకీభవించని ఎంతోమంది రాజకీయ నాయకులు అణచివేయబడ్డారు. శ్రీమతి ఇందిరా గాంధిని ఆకిల భారత కాంగ్రెస్ కమిటీకి (ఎ.ఐ.సి.సి.) 1950ల చివరిలో అధ్యక్షురాలుగా నియమించినపుడే కాంగ్రెస్ పార్టీ వంశ పారంపర్య నాయకత్వ విధానాన్ని అవలంభించినట్టు గుర్తించారు. ప్రధాన మంత్రిగారి కుమార్తేను పార్టీ అధ్యక్షురాలిగా చేసేందుకు ఎంతోమంది సీనియర్ నాయకులకు ప్రక్కకు నెట్టడం జరిగింది.

శ్రీమతి ఇందిరా గాంధి గారి వ్యక్తిత్వం ఆమె రాజకీయాలను అధిగమించింది. అందువలన కాంగ్రెస్ లో 1969లో చీలిక వచ్చింది. 1973లో ఆమె భారత న్యాయ వ్యవస్థను దెబ్బతీయాలన్న ఆలోచన కాంగ్రెస్ సిద్ధాంతంలో నుండి ఉత్పన్నమైనది. 1975లో ఎమర్జెన్సీ విధించినపుడు, ఏకపక్ష పాలనావైఖరి కాంగ్రెస్ సిద్ధాంతంలో భాగం అయింది. ప్రతిపక్షం, పార్లమెంటు, పత్రికలు-ప్రసారాలు, న్యాయ వ్యవస్థకు వాటి స్థానం

వాటికి చూపించడంద్వారా జరిపిన సంస్థాగత విస్ఫోటన్నాన్ని వారు అంగీకరించారు. “ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా” అని అప్పటి ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు అధికారికంగా పార్టీ నినాదంగా ప్రకటించారు. ఎమర్జెన్సీ సమయంలో ఆమె అవలంభించిన ఆర్థిక వ్యవస్థను నియంత్రించడంలో భాగంగా ప్రకటించిన ఆర్థిక విధానాలు ఆతరువాత కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతాలుగా మారాయి.

1984లో ఆపరేషన్ బ్లూ స్టార్ ను ఉపయోగించి సిక్కు వ్యతిరేక ఆలోచనను సృష్టించారు. ఒక వర్గాన్ని మారణహోమానికి గురిచేయడాన్ని ఒప్పుగా చిత్రీకరించడం ఆ పార్టీ కార్యక్రమంగా మారింది. రాజీవ్ గాంధి తన మొదటి రోజుల్లో ఈ గతం నుండి వైతోలగుతున్నట్టు ప్రదర్శించారు. కానీ, 1987 లో తమ తప్పులను ఒప్పులుగా ప్రకటించడం, కుంబకోణాలను కప్పి పెట్టడానికి ఆ పార్టీ  పూనుకోన్నది. ఆ పార్టీ సీనియర్ నాయకత్వం శ్రీ వి.పి. సింగు గారి కుమారున్ని భూటకపు సెయింట్ కిట్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నించినపుడు పూర్తి పార్టీ ఆ కుట్రలో భాగంపంచుకోన్నది. ఆ పార్టీ వ్యక్తిగతమైన పార్టీ అని చెప్పడానికి ఇంతకంటే ఏమి సాక్ష్యం కావాలి?

శ్రీమతి సోనియా గాంధి రాజకీయాల్లోకి వ్యక్తిగతంగా ప్రవేశించినపుడు, భారత దేశానికి విదేశంలో జన్మించిన వారు ప్రధాన మంత్రిగా వ్యవహరించ వచ్చనే సిద్ధాంతాన్ని ఆ పార్టీ ఆమోదించింది. చివరుకి ఆమె ఆ పదవిని చేపట్టకూడదని నిర్ణయించింది. పదవిని వదులుకోవడం ఎంతో గొప్ప విషయంగా ఆ పార్టీ చిత్రీకరిస్తున్నది. శ్రీ రాహుల్ గాంధి ‘తెలివితక్కువ తనం’ అనే వ్యాఖ్య ద్వారా కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని త్రిపికోట్టడం అనేది ఆ వ్యక్తి పార్టీకంటే చాలా పెద్దవాడని నిరూపించింది. ఒక నిర్దుస్త రూపం కలిగిన బీజేపిలోగానీ, వామపక్ష పార్టీల్లో గానీ, శ్రీ రాహుల్ గాంధి లాంటి వారు పార్టీఅధికారిక హోదాలో లేక శాసన సభల్లోనో వారి మొదటి బాధ్యతలకోసం ఇప్పటివరకు ఎదురుచూస్తూ ఉండాల్సి వచ్చేది.

అటువంటిది, వ్యక్తిగత, కుటుంబ ఆధిపత్యంపై నడిచే పార్టీ అయిన కాంగ్రెస్ లోనే అతను ఎదురులేని నాయకులుగా నియమింపబడగలరు.

అటువంటి వ్యక్తిత్వంపై ఆధారపడని వారు ఇద్దరు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధాన మంత్రులు అయ్యారు, వారు ఇతరులకంటే ఎంతో గొప్పవారుగా నిలిచారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారు అతి స్వల్ప కాలం ప్రధానిగా వ్యవహరించారు. ఆయన యొక్క సాధారణ ప్రవర్తన, ఆయన పొందిన దృఢ విశ్వసనీయత మొత్తం దేశాన్నే ఉత్తేజపరిచింది. కొన్ని ఒడుదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, శ్రీ పి.వి, నరసింహ్ రావు గారు ఆర్థిక, విదేశాంగ వ్యవహారాల్లో మార్పును తెచ్చిన వారుగా చరిత్రలో చోటు సంపాదించుకోన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రకటనల్లో కనిపించరు.

బీజేపి పేరుపై కాకుండా శ్రీ అటల్ బిహారీ వాజ్పాయీ, శ్రీ నరేంద్ర మోడీ లాంటి ప్రజాదరణ పొందిన నాయకులు వ్యక్తిగత హోదాను పొందడం మరో రకంగా అదికూడా వ్యక్తిగత పార్టీ అంటున్నారా. ఈ నాయకులు ఎప్పుడూ ఇప్పటివరకుగానీ, ఇక ముందు గానీ పార్టీ పంధాకనుగుణంగానే వ్యవహరిస్తారు. అలా వ్యక్తిగత పార్టీలకు వ్యతిరేకంగా ఉన్న శ్రీ రాహుల్ గాంధి సిద్ధాంతం సరైనదే, కానీ అతను దానికోరకు ఉదహరించిన ఆధారాలుమాత్రం అన్నీ తప్పులే.

✲ ✲ ✲ ✲ ✲